క్లుప్తంగా

సంపత్ సాయిబాబా మందిర వార్షికోత్సవం

పెద్దాపురం: పులిమేరు సంపత్ సాయిబాబా సహిత అపర్ణాదేవి సత్యనారాయణ స్వామి వార్ల మందిర ఐదో వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాతలు బందారు నాగబాబు, శ్వేత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే వార్షికోత్సవంలో భాగంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నసమారాధన నిర్వహించారు. పులిమేరు పరిసర గ్రామాలైన గోరింట, గుడివాడ, దివిలి, చంద్రమాంపల్లి, తిరుపతి, చదలాడ, సిరివాడ, ఉలిమేశ్వరం, పిఠాపురం మండలం విరవ, మల్లాం గ్రామాల నుంచి సుమారు ఆరు వేల మంది భక్తులు హాజరై సాయిబాబా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నాగబాబు, శ్వేత దంపతుల ఆధ్వర్యంలో బాబా గుడిలో ప్రత్యేక సంకీర్తనలు ఆలపించారు.

రూ.2 వేలతో రూ.40 లక్షల ప్రమాద బీమా

బాలాజీచెరువు: భారతీయ స్టేట్ బ్యాంక్ వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని (పీఏఐ) మరింత విస్తరించింది. ఏడాదికి రూ.2వేల ప్రీమియంతో రూ.40 లక్షలు ప్రమాద బీమా కల్పిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్టు జేఎన్‌టీయూ కాకినాడ ఎస్‌బీఐ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఆర్.సాయిరామప్రసాద్ బుధవారం తెలిపారు. ప్రీమియం రూ.100కు రూ.2లక్షలు మొదలు కుని గరిష్టంగా రూ.2వేలకు రూ.40లక్షల ప్రమాద బీమా పొందవచ్చని వివరించారు. రోడ్డు ప్రమాదాలు, కరెంట్ షాకులు, వరదలు, భూకంపం, పాము, తేలుకాటు, మరణాలకు వర్తిస్తుందని, వయస్సు 18 నుంచి 65 సంవత్సరాల వరకూ ఉన్న వారు ఏవరైనా బీమా చేయించుకోవచ్చని వెల్లడించారు.

చేపల చెరువు లీజు హక్కుకు రేపు వేలం

కాకినాడ రూరల్: సర్పవరం గ్రామంలోని రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి ఆలయానికి చెందిన 2.5 ఎకరాలలోని చేపల చేరువులో చేపల పెంపకం లీజు హక్కు పొందేందుకు మూడు నెలల కాల పరిమితితో శుక్రవారం వేలం పాట నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సర్పవరంలోని భావనారాయణస్వామి ఆలయం ప్రాంగణంలో మధ్యాహ్నం 3 గంటలకు దేవదాయ శాఖ తనిఖీదారు సమక్షంలో జరగనున్న వేలం పాటలో పాల్గొనేందుకు ఉత్సాహం ఉన్న వారు రూ.లక్ష ధరావత్తు చెల్లించి పాల్గొనవచ్చని ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ తెలియజేశారు.

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి

గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమానాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429
తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

గ్రామ సింహాల స్వైర విహారం

- పిక్కలు పట్టేస్తున్న శునకాలు
- ఆందోళన గురవుతున్న జనం
- పెరుగుతున్న కుక్కకాటు కేసులు
- నియంత్రణ ఊసేలేదు

పెద్దాపురం: పల్లెల్లో గ్రామ సింహాలు స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నారు, వృద్ధులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. ప్రతి రోజూ ఏదో మూల ఎవరో ఒకరు కుక్క కాటుకు గురవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. నియోజకవర్గంలో వీధి కుక్కలు, పిచ్చి కుక్కల బెడదతో ఎక్కువైనా అధికారులు పట్టించుకోవడంలేదు. నియంత్రించాల్సినవారు నమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.

ఇరవై వేలకు పైగా కుక్కలు

పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోట, పెద్దాపురం పట్టణాలతో పాటు రెండు మండలాల్లో వీధికుక్కల సంచారం ఎక్కువైంది. ప్రజలు వీధుల్లో నడిచి వెళ్లేందుకు భయపడుతున్నారు. పలు గ్రామాల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతూ పలువురిని గాయపరచడం పరిపాటిగా మారింది. రెండు మండలాలల్లోని వివిధ గ్రామాల్లో ఇరవై వేలకు పైగా కుక్కలు వీధుల్లో తిరుగుతున్నాయి. ప్రధానంగా మాంసపు దుకాణాలు, చేపలు అమ్మే దుకాణాల వద్ద ఇవి ఎక్కువగా ఉంటున్నాయి. జనావాసాలున్న వీధుల్లో కూడా ఇవి ఎక్కువగా ఉండి, రాకపోకలు సాగించేవారిపై ఆకస్మికంగా దాడి చేసి గాయపరుస్తున్నాయి. పల్లెల్లోని కుక్కులు లేని వీధులు లేవంటే ఆశ్చర్యం కలగకమానదు. ప్రతి వీధిలోనూ శునక సంచారం ఎక్కువై, ప్రజలను భయపడుతున్నారు. చీకటి పడితె బయటకు రావడానికి జంకుతున్నారు. చిన్న పిల్లలను సాయంత్రం వేళ బయటకు పంపడం మానేశారు.

ఎక్కువైన కుక్కల బెడద :

నియోజకవర్గంలోని రెండు పట్టణాలు, రెండు మండలాల్లో కుక్కల బెడద పెరిగిపోయింది. పలు వీధులు, కాలనీల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ చిన్నారులు, ప్రజలపై ఇష్టానుసారంగా దాడి చేస్తున్నాయి. ఇటీవల కాలంలో కుక్కకాట్లకు గురైన వారిలే చిన్నారులే అధికం. గత రెండు రోజుల కిందట మండలంలోని సిరివాడ గ్రామంలో ఓ పిచ్చి కుక్క స్వైర విహారం చేసి పది మందిని గాయపర్చింది. ఇదిలా ఉండగా పట్టణంలోని వ్యాపారపుంతలో మరో ఇరువురు కుక్క కాటుకు గురయ్యారు.

కుక్కలను నియంత్రించాలి

పంచాయతీ రాజ్ యాక్ట్ సెక్షన్ 92 ప్రకారం గ్రామాల్లో ప్రజలకు వీధి కుక్కల నుంచి రక్షించాల్సిన బాధ్యత పంచాయతీ పాలకులపై ఉంది. ముందుగానే కుక్కలను పట్టుకుని పశువైద్యాధికారితో యాంటీ రాబీస్ వ్యాక్సిన్ (ఏఆర్‌వీ) వేయించాలి. కుక్కల సంఖ్య పెరగకుండా ఉండేందుకు వాటికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించాలి. పెంపుడు కుక్కల యజమానులు పంచాయతీలో లైసెన్సు తీసుకుని, పన్ను కూడా చెల్లించాల్సి ఉంది. కానీ పంచాయతీ పాలకులు మాత్రం కుక్కల సమస్య తమది కాదంటూ చేతులు దులిపేసుకుంటున్నారు. దీంతో రోజురోజుకూ గ్రామాల్లో కుక్కల సంఖ్య జన సంఖ్యను మించిపోతోందని ప్రజలు చెబుతున్నారు.



గ్రామాల్లో గుంపుగా శునకాలు



కుక్క దాడిలో సిరివాడకు చెందిన రామారావు కాలికి అయిన గాయాలు

ఏడాదిలో మూడు వేల కేసులు

ప్రస్తుతం ప్రతి ప్రభుత్వాస్పత్రుల్లో కుక్క కాటు మందు అందుబాటులో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కుక్క కాటు మందును ఎప్పటికప్పుడు ఆసుపత్రులకు సరఫరా చేయడంతో నిల్వలు ఉంటున్నాయి. ఏడాది వ్యవధిలో ఒక్క పెద్దాపురం మండలంలో శునక బాధితుల సంఖ్య వెయ్యి దాటిందంటే వీటి తీవ్రత అవగతమవుతోంది. గత ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు (జనవరి నెల ఆఖరి వరకు) నియోజకవర్గంలో 3,054 మంది కుక్క కాట్లకు చికిత్స పొందినట్లు అధికారిక లెక్కలు ఇలా ఉండగా ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందేవారి సంఖ్య కూడా ఎక్కువే. గ్రామాల్లో కుక్కకాటు బాధితుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. అధికారులు స్పందించి, నియంత్రణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆందోళనకు గురవుతున్నాం



వీధి కుక్కలతో ఇబ్బంది పడుతున్నాం. చిన్నా పెద్దా అంతా బెంబేలెత్తిపోతున్నాం. వీధుల్లోకి రాలేకపోతున్నాం. నా కుమారుని వయస్సు రెండేళ్లు. చేతిమీద కుక్క కరవడంతో పెద్దాపురం సీహెచ్‌సీలో చికిత్స వేయించుకున్నాం. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని, గ్రామాల్లో శునకాలను నియంత్రించాలి.

– నానేపల్లి అమ్మాజీ, గృహిణి, చంద్రమాంపల్లి, పెద్దాపురం మండలం

ఉన్నతాధికారులకు నివేదిస్తాం



ఆయా గ్రామాల్లో కుక్కలను నియంత్రించాలని ఫిర్యాదులొస్తున్నాయి. గత రెండు రోజుల కిందట మండలంలోని సిరివాడలో పది మందిని పిచ్చి కుక్క గాయపర్చింది. వారందరికి వ్యాక్సిన్ అందజేశాం. కుక్కల నివారణపై రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రుల్లో ఏఆర్‌వీ వాక్సిన్ అందుబాటులో ఉంచింది. కుక్కలను నియంత్రించాలని కోరుతూ ఉన్నతాధికారులకు నివేదించాం.

– శ్రీలలిత, ఎంపీడీఓ, పెద్దాపురం

లారీ డ్రైవర్‌కు రెండున్నరేళ్ల జైలు

రూ.5వేల జరిమానా

పిఠాపురం: వాహనాన్ని వేగంగా నడిపి మోటారుసైకిలిస్టు మృతికి కారణమైన లారీ డ్రైవర్‌కు రెండున్నరేళ్ల జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ పిఠాపురం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎం.బాబు బుధవారం తీర్పు చెప్పారు. పిఠాపురం సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం.. పిఠాపురం ఆర్ఆర్‌బీ హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న సిగటాపు శ్రీనివాసరావు తన డ్యూటీ ముగించుకుని మోటారుసైకిల్ పై కాకినాడ వెళ్తుండగా పిఠాపురం మండలం చిత్రాడ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపంలో వేగంగా రాంగ్ రూట్‌లో వచ్చిన లారీఢీ కొట్టింది. ఆ ప్రమాదంలో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. 2021లో జరిగిన ఈ కేసును అప్పటి సీఐ వైఆర్ కే శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేశారు. లారీ డ్రైవర్ పోతల అప్పలనాయుడును కోర్టులో ప్రవేశపెట్టారు. వాదోపవాదాల అనంతరం ముద్దాయిపై నేరం రుజువు కావడంతో అతనికి రెండున్నర సంవత్సరాలు జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ పిఠాపురం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి బాబు తీర్పు చెప్పారు. ఈ కేసుకో పీపీలు ఎం.ప్రకాశరావు, జీ వినయ్ ప్రతాప్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం

కొత్తపల్లి: స్థానిక సబ్‌స్టేషన్‌లో వార్షిక విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పాడుతుందని ఏపీఈపీడీసీఎల్ పెద్దాపురం డివిజన్ ఈఈ ఏవీఎస్ఎస్ ప్రభాకరావు సోమవారం తెలిపారు. వాకతిప్ప, కొత్తపల్లి, కుతుకుడుమిల్లి, ఉప్పాడ, అమీనాబాద్, మూలపేట, కొండెవరం, పాత ఇసుకపల్లి, కొత్త ఇసుకపల్లి, యండపల్లి, నాగులపల్లి, రమణక్కపేట, పాటు హెచరీస్ ఇండస్ట్రీయల్, నాగులపల్లి, పొన్నాడ, యండపల్లి రొయ్యల చెరువులకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని వివరించారు.

ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

సామర్లకోట: స్థానిక ఫిల్టర్ బెడ్‌ను ట్రైనీ కలెక్టరు భావన బుధవారం సాయంత్రం ఉండూరు రోడ్డులోని ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించారు. ఈనెల మూడో తేదీ నుంచి 23వ తేదీ వరకూ సామర్లకోట ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫిల్టర్ బెడ్ చెరువులో నీరు ఆకు పచ్చరంగులోనికి మారిపోవడంపై ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నాగార్జున ఫ్యాక్టరీకి చెందిన చెరువులో నీటిని ఫ్యాక్టరీ వాడకపోవడంతో నీరు ఆకు పచ్చరంగులోనికి మారిపోయిన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం గోదావరి కాలువలో నీరు బైపాస్ ద్వారా ఫిల్టరు చేసి ఇస్తున్నామని, అయితే ఇరిగేషన్ అధికారులు దానిని కూడా నిలిపివేశారని ఇన్‌చార్జి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో గోదావరి కాలువ నుంచి బైపాస్ కాలువ ద్వారా వచ్చే ప్రదేశాన్ని ఆమె పరిశీలించారు. బైపాస్‌లో కూడా నీరు రాకపోతే తాగునీటి సమస్య ఏర్పడుతుందని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. తాగునీటి సమస్య లేకుండా అదనంగా మరో రెండు బోర్లు ఏర్పాటు చేయాలని డీఈ కె.శశిధర్, ఏఈ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిసనర్ ఎ.శ్రీవిద్య, వాటర్ వర్క్స్ ఇన్‌చార్జి గిడుతూరి శ్రీనివాసు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



సామర్లకోట ఫిల్టర్ బెడ్ ప్లాంటును తనిఖీ చేస్తున్న ట్రైనీ కలెక్టర్ భావన తదితరులు

ఉత్సవాల నిర్వహణకు సహకరించండి

కలెక్టర్‌కు విశ్వ హిందూ పరిషత్ వినతి

పిఠాపురం: గ్రామంలో నిర్వహించనున్న కుంతీమాధవ స్వామి, కుక్కుటేశ్వరస్వామి కల్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ షణ్మోహన్‌కు బుధవారం వినతిపత్రం అందజేసినట్టు విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలిపారు. ఉత్సవాల్లో తీసుకోవాల్సిన చర్యలు, భద్రత, శానిటేషన్ తదితర విషయాలపై చర్చించామని విశ్వహిందూ పరిషత్ నాయకుడు డి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఉత్సవాల్లో వృద్ధులకు మహిళలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసేలా అధికారులను ఆదేశించాలని కోరామన్నారు. ఉత్సవాలలో ముఖ్యమైన కుంతీ మాధవ స్వామి కుక్కుటేశ్వరస్వామి రథోత్సవాలు, మహాశివ రాత్రి పర్వదినాల్లో పట్టణంలో మద్యం దుకాణాలను మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందు పరిషత్ నాయకులు దువ్వా మణి కుమార్, సురేంద్ర దత్త, కొండేపూడి శివ తదితరులున్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న విశ్వ హిందూ పరిషత్ నాయకులు

పాదగయ పుష్కరిణిలో నేటి నుంచి స్నానాల నిలిపివేత



పాదగయ పుష్కరిణి

పిఠాపురం: మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో మరమ్మతులు కోసం పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి ఆలయంలోని పాదగయ పుష్కరిణిలో స్నానాలను నిలిపివేస్తున్నట్టు ఆలయ ఈఓ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో శివరాత్రి రోజున భక్తులు పుణ్య స్నానాలు ఆచరించనున్నందున ఈనెల 6వ తేదీ గురువారం నుంచి పుష్కరిణిలో నీటిని తొలగించి మరమ్మతులు నిర్వహించి కొత్త నీటిని నింపే పనులు ఈనెల 17 వరకు నిర్వహిస్తామని, 18 నుంచి భక్తులను స్నానాలకు అనుమతిస్తామని ఆయన తెలిపారు.

ఉర్స్ ఉత్సవం రేపు ప్రారంభం



పొన్నాడలో బషీర్ బీబీ దర్గా

కొత్తపల్లి: పొన్నాడలో ఉన్న హిందూ, మస్లింల సమైఖ్యతకు చిహ్నంగా నిలిచే బషీర్ బీబీ ఔలియా(బంగారు పాపమ్మ) 70వ ఉర్స్ ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉత్సవాలకు స్థానిక ముజావర్లు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ఉత్సవాలు ఆదివారం వరకూ నిర్వహించనున్నారు. శుక్రవారం ఈ ఉత్సవాలను మూజావర్లు ప్రారంభిస్తారన్నారు. ఈ ఆలయానికి రాష్ట్రం నలుమూలల నుంచి హిందూ, ముస్లింలు హాజరవుతారు. మూడు రోజులు పాటు ఉండేందుకు వీలుగా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తపల్లి, పిఠాపురం, పిఠాపురం రూరల్, గొల్లప్రోలు పోలీసులు మూడురోజుల పాటు ఎస్సై వెంకటేష్ పర్యవేక్షణలో బంధోబస్తు నిర్వహించడం జరుగుతుంది. ఆలయాన్ని విద్యుద్దీపాలు, రంగులతో సుందరాతి సుందరంగా అలంకరించారు.

పోలీసు స్టేషన్ తనిఖీ

- రిక్ర్యూట్‌మెంట్‌తోనే ట్రాఫిక్‌లో అదనపు సిబ్బంది
- వెంటనే పరిష్కారమయ్యే సమస్యలకు ప్రాధాన్యం

సామర్లకోట: స్థానిక పోలీసు స్టేషన్‌లో అదనపు సిబ్బంది నియామకం రిక్ర్యూమెంట్‌తోనే సాధ్యపడుతుందని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. బుధవారం సాయంత్రం ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారి స్థానిక పోలీసు స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ మేరకు స్టేషన్‌లోని రికార్డులను కరెంటు పోవడంతో సెల్ ఫోన్, టార్చ్ లైట్లతో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ స్టేషన్ సీఐ స్టేషన్‌ను ఏవిధంగా ఉంచారు? రికార్డులను ఏవిధంగా తయారు చేశారు? అనే అంశాలను పరిశీలించడానికి మొదటిసారి వచ్చానన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుందనే ప్రశ్నలపై ఆయన స్పందించారు. పోలీసు సిబ్బంది నియామించి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతి పోలీసు స్టేషన్‌కు సంబంధించిన ఫోన్ నంబర్లు ప్రజలకు తెలిసేలా చేయాలని తెలిపారు. పంచారామ క్షేత్రం కలిగిన సామర్లకోటలో మహాశివరాత్రి సందర్భంగా పోలీసు బందోబస్తు ఎక్కువ ఉండాలనే ప్రశ్నకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ డి.శ్రీహరిరాజు, సీఐ ఎ.కృష్ణభగవాన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



సామర్లకోట పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ బిందుమాధవ్

నేటి నుంచి కుంతీమాధవుని కల్యాణోత్సవాలు

- అరకొర ఏర్పాట్లు
- హడావుడిగా రంగులు వేసే పనులు



కుంతీమాధవ స్వామివారి ఆలయంలో రంగులు వేస్తున్న కూలీలు

పిఠాపురం: దేశంలోనే పేరుగాంచిన పంచమాధవ క్షేత్రాల్లో ఒకటైన పిఠాపురంలో ఉన్న కుంతీ మాధవస్వామి వారి కల్యాణోత్సవాలు గురువారం నుంచి ప్రారంభంకానున్నాయి. అయితే ఉత్సవాలకు ఏర్పాట్లు మాత్రం అరకొరగానే ఉన్నాయి. కేవలం గోడలకు రంగులు వేసే పనులు చేపట్టిన అధికారులు అక్కడక్కడా రంగులు వేయించి చేతులు దులిపేసుకుంటున్నారని భక్తులు విమర్శిస్తున్నారు. వార్షిక కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ నున్న శ్రీరాములు తెలిపారు. కల్యాణోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు గర్భాలయంలో మూలమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని శుద్ధి చేసి ఉత్సవాలకు సిద్ధం చేశారు. తొలి రోజు గురువారం స్వామి వారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చనలు నిర్వహించనున్నట్టు ఆలయ అర్చకులు తెలిపారు. కల్యాణోత్సవాల ప్రారంభంగా ఆలయంలో ధ్వజారోహణం నిర్వహించి ఆలయంలో పిఠాపురం మహా రాజా రాజారావు వెంకట కుమార మహీపతి సూర్యారావు బహుద్దూర్ వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభిస్తారన్నారు. ఉదయం సాయంత్రం చక్రపెరుమాళ్ల గ్రామోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ అర్చకులు తెలిపారు.

ఆంజనేయులురెడ్డికి తెలుగు తేజం పురస్కారం



అనపాల ఆంజనేయులు రెడ్డిని సత్కరిస్తున్న నిర్వాహకులు

కాకినాడ రూరల్: కాకినాడలో సేవా కార్యక్రమాలకు ముందు వరసలో ఉండి గుర్తింపు పొందిన అనపాల ఆంజనేయులురెడ్డిని తెలుగు తేజం జాతీయ ప్రతిభా పురస్కారంతో ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు డాక్టరు అద్దంకి రాజా యోనా సత్కరించారు. గోదావరి ఉత్సవ్ పేరిట రాజమహేంద్రవరం ధర్మంచర కమ్యూనిటీ హాలులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాలలో సేవలందించిన వారిని ఘనంగా సత్కరించారు. కాకినాడకు చెందిన ఆంజనేయులు రెడ్డికి పట్టాభిషేకం చేసి జ్ఞాపిక, పురస్కారం అందజేశారు. మాస్త్రో డాక్టరు గజల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి, కతిమండ ప్రతాప్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక తదితరులు పాల్గొన్నారు.

బోట్ల తయారీ కేంద్రంపై చర్యలు తీసుకోవాలి

కొత్తపల్లి: అమీనాబాద్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బోట్ల తయారీ కేంద్రంపై చర్యలు తీసుకోవాలని మత్స్యకారం నాయకులు సోమవారం తహసీల్దార్ చిన్నారావుకు ఫిర్యాదు చేశారు. అమీనాబాద్ మెయిన్ రోడ్డుకు సమీపంలో జనావాసాలు ఉండే ప్రాంతంలో సుమారు 15 సంవత్సరాల నుంచి ఎటువంటి అనుమతుల్లేకుండా బోట్లు తయారు చేస్తున్నారని అన్నారు. ఇక్కడే బోట్ల తయారీకు వియోగించే కెమికల్స్(తెల్లచుక్క, నత్తచుక్క) అతి ప్రమాదకరమైన రసాయాలు ఉపమోగిస్తారన్నారు. దీనివల్ల గ్రామస్తులు, మత్స్యాకారులకు అనారోగ్యంబారిన పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తెల్ల, నల్ల చుక్కల రసాయానాలను కేవలం బోట్లు తయారు చేసేందుకు వినియోగిస్తారని, రసాయనాల నుంచి వెదజల్లే దుర్వాసన వలన స్థానికంగా ఉండే ప్రజలకు, మత్స్యకారులకు కిడ్నీ, క్యాన్సర్ వంటి వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని మత్స్యకార నాయకలు ఓసిపల్లి అప్పన్న, తిక్కాడ తాతారావు, కనకారావు అన్నారు. దీనిపై అధికారులు స్పందించి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బోట్లు తయారీ కేంద్రంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న మత్స్యకార నాయకులు

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా..

కొత్తపల్లి: ఎన్నికల కోడ్‌ను పంచాయతీ అధికారులు తుంగలో తొక్కుతున్నారు. కోడ్ అమలులో ఉన్న కారణంగా గ్రామాల్లో ఉన్న ప్లెక్సీలను తొలగించాలని పంచాయతీ సిబ్బందికి ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోవడంలేదు. ఎక్కడ ప్లెక్సీలు అక్కడే ఉన్నాయి. కొండెవరంలో వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్లెక్సీలను తొలగించకుండా వదిలేశారు.



కొండెవరంలో గ్రామ సచివాలయం సమీపంలో తొలగించని ప్లెక్సీ



కొండెవరంలో తొలగించని ఫెక్సీ

స్టెమ్ వైద్యంపై అవగాహన పెంచుకోవాలి

సామర్లకోట: గుండె పోటుకు సంబంధించి భరోసా ఇచ్చే స్టెమి వైద్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టరు పి.అమల అన్నారు. బుధవారం ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించారు. గుండె పోటు లక్షణాలు కనిపించిన మొదటి గంటలోనే రూ.45వేల విలువ చేసే 'టెనెక్టెప్లెస్' ఇంజక్షన్ ఇవ్వడం వల్ల పాణాలు కాపాడవచ్చునని తెలిపారు. ప్రస్తుతం ఈ ఇంజక్షన్ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు సీహెచ్‌లలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎడమ భుజం లాగడం, ఛాతి నెప్పి, గుండెలో దడ, స్పృహ కోల్పోయి పడిపోవడం వంటి లక్షణాలు గుండెపోటుకు కారణం కావచ్చునని చెప్పారు. ఈ లక్షణాలను ముందుగానే గుర్తించి సమీపంలో ఉన్న ప్రభుత్వాస్పత్రులకు గానీ గుర్తింపు పొందిన ప్రైవేటు ఆస్పత్రులకు గాని తరలించాలన్నారు. లక్షణాలు కనిపించిన గంటలోపే ఇంజక్షన్ అందిస్తే మనిషి ప్రాణాలను కాపాడవచ్చునని అమల వివరించారు. ఈ వైద్యంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆశా వర్కర్లపై ఉందని ఆమె తెలిపారు. స్థానిక సమాజిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె భరోసా ఇచ్చారు. గుండె పోటు లక్షణాలపై ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని హితవు చేశారు. ఈ మేరకు స్టెమి వైద్యానికి సంబంధించిన పోస్టర్లను డాక్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టరు అమల